teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 111 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 16 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**మంచి జరిగితే రేవంత్ ఖాతాలో చెడు జరిగితే కేసీఆర్ ఖాతాలో..?**

**కేసీఆర్ పూర్తి చేసిన పనులన్నీ తాను పూర్తి చేసినట్లుగా బిల్డప్: కేటీర్**



హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం చేసిన సీతారామ ప్రాజెక్టుపై కేటీఆర్ స్పందించారు. మంచి జరిగితే రేవంత్ ఖాతాలో చెడు జరిగితే మాత్రం కేసీఆర్ ఖాతాలో వేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పూర్తి చేసిన పనులన్నీ తాను పూర్తి చేసినట్లుగా బిల్డప్ ఇచ్చి రేవంత్ క్రెడిట్ కొట్టేస్తున్నారని

మిగతా 2 లో



## దక్షిణ మధ్య పరిధి రైల్వే స్టేషన్లలో క్యూఆర్ కోడ్ సదుపాయం


**క్యూఆర్ కోడ్‌తో టిక్కెట్లను కొనుగోలుచేసే అవకాశం**

.. వివరాలు 2లో

## ఐపీఎల్ సీజన్-18లో గణనీయమైన మార్పులు

**ఫ్యాన్స్‌కు మరింత కిక్కిచ్చేలా పెరగనున్న మ్యాచ్‌ల సంఖ్య**

.. వివరాలు 2లో



# పంద్రాగస్టు వేడుకల్లో 2లక్షల “రుణ” మాఫీ

## సాధ్యంకాదన్న వాళ్ల నోర్లు మూగబోయేలా హామీ అమలు

**మాఫీ కాని అర్హులకు మాఫీ చేసి తీరుతాం: సీఎం రేవంత్ రెడ్డి**

**రుణమాఫీ జరగని వారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు**

**కార్యక్రమంలో కీలక ప్రకటనలు చేసిన సీఎం రేవంత్**

హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని గతంలో చెప్పమని అన్నారు. ఆనాడు చెప్పినట్టుగానే ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.1,50,000 రుణమాఫీ చేసి రైతులను అప్పుల ఉబిలా నుంచి బయటకు తెచ్చామని అన్నారు. గురువారం మూడో విడత రుణమాఫీ చేయబోతున్నామని

మిగతా 2 లో

## ఉత్సవ విగ్రహంగా “పోర్టు వరంగల్ సబ్ రిజిస్టర్” కార్యాలయం పరిస్థితి

**పోర్టు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఉంచుతారా తీసేస్తారా**

**ఐనవోలు మండలాన్ని కలపాలని డిమాండ్**

**మండలాలా తొలగింపే కారణం అంటూ ప్రజల అభిప్రాయం**



హన్మకొండ, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): పోర్టు వరంగల్ పరిధిలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న విమర్శలు నెలకొన్నాయి. జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన సమయంలో పోర్టు వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న మండలాలను తీసివేయడంతో ఉత్సవ విగ్రహంగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు భావిస్తున్నారు. ఖిలా వరంగల్ మండలంతో ఓ సబ్ రిజిస్టర్ గా మిగిలింది. ఇటీవల స్టాంపులు

మిగతా 2 లో

## మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే రుణ భారం ప్రభుత్వానిదే

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**



ములుగు, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా ఏర్పడిన నాటి నుంచి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్ళుటకు అన్ని ప్రాణాళికలు రూపొందించామన్నారు. జిల్లాలో నూతన కలెక్టరేట్ భవననిర్మాణాలు, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేసామని తెలిపారు. రవాణా

మిగతా 2 లో



## ప్రధాని మోడీని కలిసిన పారిస్ ఒలింపిక్ విజేతలు

**ప్రధాని మోడీకి భారత ఆటగాళ్లు బహుమతులు**



న్యూ ఢిల్లీ, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): పారిస్ ఒలింపిక్ విజేతలు గురువారం ప్రధాని మోడీ కలిశారు. జులై 26న ప్రారంభమై ఆగస్టు 11న ముగిసిన విషయం తెలిసిందే. భారత్ నుంచి 117 మంది సభ్యుల బృందం పారిస్ వెళ్ళింది. అందులో చాలా మంది

మిగతా 2 లో

## మహిళలను కించపరిచిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**ఉచిత ప్రయాణాన్ని జీర్ణించుకోలేకనే వ్యాఖ్యలు**

**డిమాండ్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): బస్సుల్లో మహిళలను కించపరిచిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు పొన్నం. కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్ కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటి నుంచి ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళల

మిగతా 2 లో

## చేప పిల్లల సరఫరాపై సందిగ్ధం

**ఇప్పటికి రెండు సార్లు టెండర్లు పిలిచిన అధికారులు**

**ఆరు జిల్లాల్లో ఒక్క జీరో టెండర్ దాఖలు**

**గతేడాది బకాయి రూ. 80 కోట్లు**

**ఇంట్రస్ట్ చూపని కాంట్రాక్టర్లు**



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): చేప పిల్లల పంపిణీకి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. గతేడాది సరఫరా చేసిన పిల్లలకు సంబంధించిన బకాయి భారీ మొత్తంలో ఉండడంతో ఈ సారి టెండర్లు వేసేందుకు ఆసక్తి

మిగతా 2 లో

## నగరంలో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్న హైడ్రా

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలు నేలమట్టం**

**ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో హైడ్రాకు ఫిర్యాదులు**

**ప్రజలు, అధికారులనుండి వెల్లువెతుతున్న ప్రశంషలు**



.. వివరాలు 2లో



## రక్షా బంధన్ సందర్భంగా టిజిఆర్టిసీ ప్రత్యేక ఆఫర్

**రాఖీలు, మిఠాయిల పంపిణీకి అదనంగా 100 కౌంటర్ల ఏర్పాటు**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రక్షా బంధన్ (ఆగష్టు 19) సందర్భంగా తమ సోదరులను వ్యక్తిగతంగా సందర్శించలేని

మిగతా 2 లో

## మహాత్మాగాంధీ గాంధీజీ స్ఫూర్తితో తెలంగాణ సాకారం: కేసీఆర్

**రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకూ చేరిననాడే సంపూర్ణ సార్థకత చేకూరుతుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభిప్రాయపడ్డారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురసరించుకొని రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ పోరాట స్ఫూర్తితో శాంతియుత మార్గంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ప్రజల సహకారంతో పదేండ్ల అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా

మిగతా 2 లో





## మాజీ మంత్రి హరీష్ రావుకు సీఎం రేవంత్ సంచలన సవాల్

**రుణమాఫీ చేశాం.. హరీష్ రావు రాజీనామా చేయాలి**

**లేకపోతే ముక్కు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన సవాల్ విసిరారు. ప్రతిష్టాత్మక సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం ప్రజలకు అంకితం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం

మిగతా 2 లో

# ఉత్సవ విగ్రహంగా "పోర్టు వరంగల్ సబ్ రిజిస్టర్" కార్యాలయం పరిస్థితి

మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు వరంగల్ రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి హనంకొండ పరిధిలో గల కొన్ని గ్రామాలను విలీనం చేశారు. ఆ సమయంలో వరంగల్ పోర్ట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న ఐనవోలు మండలాన్ని రిజిస్టర్ ఆఫీస్ కార్యాలయం కింద ఉన్న హనంకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విలీనం చేశారు.అప్పుడు వరంగల్ రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని రామన్నపేట, గిర్మాజీపేట వార్డులను వరంగల్ పోర్ట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కలిపారు. జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలోని కొన్నింటిలో 5, 6 మండలాలు ఉండి వరంగల్ పోర్టు కార్యాలయంలో ఖిలా వరంగల్ ఒక్క మండలాన్ని ఉంచడం పట్ల మండల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పోర్టు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పాలకులు ఉంచుతారా తీసేస్తారా అన్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మంత్రి కొండ సురేఖ వరంగల్ పోర్టు కార్యాలయాన్ని కాపాడడంతో పాటుగా ఇక్కడి నుండి తీసివేసిన ఐనవోలు మండలాన్ని తిరిగి కలపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రక్కన ఉన్న వరంగల్ రురల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వరంగల్, గీసుగొండ, సంగేమ్ మండలాలు ఉన్నాయి. జనగామ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆరు మండలాలు,హన్మకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 4 మండలాలు, నర్సంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నాలుగు మండలాలు, పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐదు మండలాలు ఉంచి పోర్టు వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తీసివేయడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాల పునర్విభజనతో పాటుగా స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్లక్ష్యానికి గురై ప్రజలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో హన్మకొండ సబ్ రిజిస్టర్, వరంగల్ సబ్ రిజిస్టర్ తో పాటుగా పోర్టు వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లాలోని ప్రజలకు విస్తృతంగా సేవలను అందించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. పాలనను, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా ఏర్పాటుచేసిన జిల్లాల విభజన కొందరి పాలిట శాపంగా మారి పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ పోర్టుసబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది ఉన్నప్పటికీ చేతినిండా పని లేకుండా పోయిందన్న అపవాదు నెలకొంది.సాంపులూరు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి పోర్టుపరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మండలాలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాలకులను,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# దక్షిణ మధ్య పరిధి రైల్వే స్టేషన్‌లలో క్యూఆర్ కోడ్ సదుసాయం

సికింద్రాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్‌లలో క్యూఆర్ (క్విక్ రెస్పాన్స్) కోడ్ సదుసాయంతో టిక్కెట్లను కొనుగోలుచేసే అవకాశం కలిగింది. మొదట్లో ఎంపిక చేసిన ప్రధాన స్టేషన్‌లలోనే ఈ సౌకర్యాన్ని కలిగించగా, ప్రస్తుతం అన్ని స్టేషన్లకు విస్తరించారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే లక్ష్యంతో దక్షిణ మధ్య రైల్వే యూ.టి.ఎస్.(జనరల్ బుకింగ్), పీ.ఆర్.ఎస్ (రిజర్వేషన్) కౌంటర్ల వద్ద ఈ సౌకర్యాన్ని కలిగించారు. అన్ని స్టేషన్‌లలోని టిక్కెట్ కౌంటర్ల విండో వెలుపల ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేసినట్టు రైల్వే అధికారులు పేర్కొన్నారు. టిక్కెట్ జారీకి సమగ్ర వివరాలను సిస్టమ్‌లో నమోదు చేసిన తర్వాత, చెల్లింపును అంగీకరించే ముందుగా ఈ పరికరాలలో క్యూఆర్ కోడ్ కన్పిస్తుంది. మొబైల్ ఫోన్‌లోని చెల్లింపు యాప్ ద్వారా ప్రయాణికుడు దానిని స్కాన్ చేసి నిర్దేశించిన ఛార్జీ జమచేసిన పక్షంలో వెంటనే టికెట్ ఆయనకు అందుతుంది.

# ఐపీఎల్ సీజన్-18లో గణనీయమైన మార్పులు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-18లో గణనీయమైన మార్పులు కనబడనున్నాయి. ఫ్యాన్స్‌కు మరింత కిక్కిచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. అంటే వచ్చే ఐపీఎల్ టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ప్లేఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లు నిర్వహించడంపై బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపీఎల్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే, ఐపీఎల్ 2027లో ఈ మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో, ప్రతి జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి. అయితే 2022 నుంచి ఐపీఎల్‌ను రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఫార్మాట్ ఐపీఎల్ 2025, 2026లో కూడా కొనసాగనుంది. ఐపీఎల్ 2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాచ్‌ల సంఖ్యను పెంచడంపై బీసీసీఐ చర్చలు జరుపుతుండగా, తుది నిర్ణయం త్వరలో వెలువడే అవకాశం ఉంది. అయితే రానున్న సీజన్లలో ప్లేఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే.

# చేప పిల్లల సరఫరాపై సందిగ్ధం

మొదటి పేజీ తరువాయి

చూపడం లేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో చేప పిల్లల పంపిణీకి రెండుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ ఆరు జిల్లాల్లో ఒక్క టెండరు కూడా దాఖలు కాలేదు.

**రూ. 100 కోట్లతో 86 కోట్ల చేప పిల్లలు**

రాష్ట్ర వ్యాప్తంగా 4,500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఆధ్వర్యంలో 32 జిల్లాల పరిధిలో ఉన్న 26,357 చేపల చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వీటిలో చేపల పెంపకం కోసం రూ.100 కోట్ల వ్యయంతో 86 కోట్ల విత్తన చేప పిల్లలను వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విత్తన చేప పిల్లల పంపిణీ కోసం ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ గత నెలలో టెండర్లు పిలిచింది. జులై 23వ తేదీ వరకు టెండర్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. అయితే గతేడాది సరఫరా చేసిన చేప పిల్లలకు సంబంధించి రూ.80 కోట్ల బకాయి ఉండడంతో ఈ సారి టెండర్లలో పాల్గొనేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. రెండోసారి ఆరు జిల్లాల్లో నిల్. మొదట సారి ఒక్క టెండర్ కూడా దాఖలు కాకపోవడంతో ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. తర్వాత మరోసారి టెండర్లు పిలిచారు. టెండర్లను ఈ నెల 13న ఓపెన్ చేయగా 26 జిల్లాలకు మాత్రమే టెండర్లు దాఖలు అయ్యాయి. మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి జిల్లాల్లో చేప పిల్లల పంపిణీకి ఒక్క టెండర్ కూడా రాలేదు. రెండు సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఆ జిల్లాల్లో చేప పిల్లల సరఫరా ఎలా చేస్తారన్న దానిపై సందిగ్ధం నెలకొంది.

# ప్రధాని మోడీని కలిసిన పారిస్ ఒలింపిక్ విజేతలు

మొదటి పేజీ తరువాయి

అథ్లెట్లు తిరిగి వచ్చారు. స్వదేశానికి చేరుకున్న భారత ఆటగాళ్లకు స్వాగతం పలికారు. ఇప్పుడు ఆటగాళ్లు ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో గురువారం కలిశారు. దీనికి సంబంధించిన మొదటి వీడియో బయటపడింది.

**ప్రధానికి బహుమతులు.**

ప్రధాని మోడీకి భారత ఆటగాళ్లు బహుమతులు ఇచ్చారు. షూటర్ మను భాకర్ ప్రధానికి పిస్టల్ ఇచ్చింది. రెజ్లర్ అమన్ సెహ్రావత్, హాకీ యోధుడు పీఆర్ శ్రీజేష్ భారత ఆటగాళ్ల సంతకాలతో కూడిన జెర్సీలను అందజేశాడు. భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ తన జట్టు తరపున ప్రధానమంత్రికి హాకీ స్టిక్‌ను బహుకరించాడు. ఈ సందర్భంగా ఆటగాళ్లను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. అయితే ఆటగాళ్లతో ప్రధాని ఏం మాట్లాడారనే వీడియో మాత్రం ఇంకా బయటకు రాలేదు. కొంతమంది భారత ఆటగాళ్లు ఇంకా స్వదేశానికి తిరిగి రాలేదని తెలిసిందే. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జర్మనీలో ఉన్నాడు. అక్కడ అతను శస్త్రచికిత్స చేయించుకోవలసి ఉంది. కాగా రెజ్లర్ వినేష్ ఫోగట్ ఆగస్టు 17న భారత్‌కు తిరిగి రానున్నారు. ఈ ఈవెంట్‌లో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కూడా పాల్గొనలేదు. పారిస్ ఒలింపిక్స్‌లో 16వ రౌండ్‌లో ఓడిపోవడం ద్వారా సింధు చరిత్రాత్మక హ్యాట్రిక్ పతకాలను కోల్పోయింది. ప్రధానిని కలవడానికి ముందు భారత క్రీడాకారులు కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల ముగిసిన క్రీడల్లో భారత్ ఒక రజతం, ఐదు కాంస్య పతకాలతో సహా మొత్తం ఆరు పతకాలు సాధించిన విషయం తెలిసిందే.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. రిజర్వాయర్లు కట్టింది పంపులు పెట్టింది బీఆర్ఎస్. కేవలం రిబ్బన్ కట్ చేసి వదిలేసేది కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పూర్తిచేసిన సీతారామ ప్రాజెక్టు రిబ్బన్ కటింగ్ చేసి మేమే చేసినమని చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు మీరు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా అన్నీ గమనిస్తారు అని అన్నారు. రూ.75 కోట్లతో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నాడని విమర్శించారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు గురించి క్రెడిట్ తీసుకునేందుకు ముగ్గురు మంత్రులు ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. ఒకలు పోయి భూమి ముద్దాడి వాళ్లే సీతారామ ప్రాజెక్ట్ కట్టినట్లు చేస్తున్నారు. ఈ పీఆర్ స్టంట్లతోని ప్రజలను ఎక్కువ రోజులు కన్ ఫ్యూజ్ చేయలేరని కేటీఆర్ అన్నారు.


# పంద్రాగస్టు వేడుకల్లో 2లక్షల "రుణ" మాఫీ

మొదటి పేజీ తరువాయి










చెప్పారు. గురువారం రూ.1,50,000 నుండి రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదు అని అన్నారు. అర్హులైన అందరికి రుణమాఫీ చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. రుణమాఫీ కానీ వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రుణమాఫీ జరగని వారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తప్పకుండ వారందరికీ రుణమాఫీ జరిగేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

రుణమాఫీ జరగని రైతులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. రైతులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. రుణమాఫీ జరగని రైతుల కోసం కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రుణమాఫీ చేశామని, రుణమాఫీపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ గోల్కొండలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని సుదీర్ఘ పోరాట ఫలితమని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వరంగల్ డిక్లరేషన్ హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఇప్పటికే రెండు విడతల మాఫీ అయిందని, ఇవాళ మూడో విడత మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రుణమాఫీ అసాధ్యమని కొందరు మాట్లాడారని కానీ తమ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి చూపిస్తుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ అందట్లేదని అలాంటి వారిని గుర్తించి తప్పకుండా అందజేస్తామన్నారు. అర్హులైనా రుణమాఫీ అందని వారి కోసం కలెక్టరేట్లలో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశామని, ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

**త్వరలో రైతు భరోసా**

సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలో రైతు భరోసా పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. రైతు భరోసా విధివిధానాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు రైతు బంధు పథకంతో పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించింది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ పథకానికి రైతు భరోసా గా పేరును మారుస్తూ ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందించనుంది. వాస్తవానికి జూన్, జులై నెలలో రైతులకు పెట్టుబడి సాయం అందాల్సి ఉండగా రుణమాఫీ ప్రక్రియతో ఈ పథకం అమలుకు ఆలస్యం అయిందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# మాజీ మంత్రి హరీష్ రావుకు సీఎం రేవంత్ సంచలన సవాల్

మొదటి పేజీ తరువాయి

జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌజ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని అన్నారు. చీము, నెత్తురు ఉంటే హరీష్ రావు రాజీనామా చేయాలని ఘాటుగా సవాల్ చేశారు. లేకపోతే ముక్కు నేలకు రాసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఈసారి సిద్దిపేటలో ఎలా గెలుస్తావో తామూ చూస్తామని వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపించే బాధ్యత స్వయంగా తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్‌ను బద్దలు కొడతాం బీజేపీని బొందపెడతా అని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడెవరూ బీఆర్ఎస్ నేతల మాటలు వినే పరిస్థితుల్లో లేరని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కేటీఆర్ ప్రవర్తన మార్చుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలే తప్పు చేశారనడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2026 ఆగష్టు లోపు సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు.

# నగరంలో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్న హైడ్రా

హైదరాబాద్, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కొరడా ఝులిపిస్తోంది. బాచుపల్లి ఎర్రకుంట పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను నేలమట్టం చేస్తున్నారు. ఉదయం నుంచి కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, నగరంలో ఆక్రమణలకు సంబంధించి ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో హైడ్రాకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో నగర శివారులో చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులపై హైడ్రా అధికారులు దృష్టి సారించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, దేవందర్‌నగర్‌లలో హైడ్రా ఆధ్వర్యంలో గతవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. 329, 342 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన సుమారు 51 అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే, చెరువు కబ్జాలకు పాల్పడితే ఊరుకోమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

కాగా, హైడ్రా కమిషనర్ రంగానాథ్‌పై మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ట్విట్టర్ వేదికగా స్పందించారు. "శభాష్ రంగనాథ్.. మంచి పని చేస్తున్నారు"అంటూ ప్రశంసలు కురిపించారు. అంతేకాదు%ొ % రంగనాథ్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచన చేయటమే కాకుండా.. ఈ హైడ్రాను కేవలం హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం చేయకుండా రాష్ట్రమంతా విస్తరించాలంటూ సలహా కూడా ఇచ్చారు ఆకునూరి మురళి.

# మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే రుణ భారం ప్రభుత్వానిదే

మొదటి పేజీ తరువాయి

సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాష్ట్రంలోనే తొలిసారిగా రెండు కంటైనర్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసామన్నారు. సమ్మక్క- సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 110 కోట్లు వెచ్చించి ఒక కోటి 50 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతర నిర్వహించామని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని పేర్కొన్నారు. పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్యసేవాలు అందిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు 15 రోజులకు ఒకసారి ఇంటింటికి జ్వరం సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమ్మక్క %-% సారాలమ్మ గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం కోసం 337 ఎకరాలు భూమిని కేటాయించడం జరిగింది. త్వరలో తరగతులు ప్రారంభం కానున్నాయనిత తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రజల నుండి అభయ హస్తం ఆరు గ్యారెంటిలకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా ప్రాజాపాలన మండల సేవా కేంద్రాల ద్వారా సరిచేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహిళలు పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి కాంటీన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు కలిపిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు 2 లక్షల వరకు రుణబీమా,పది లక్షల వరకు ఇందిరా జీవిత బీమా పథకం ప్రవేశ పెట్టాలన్నారు. మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.

# మహిళలను కించపరిచిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

పట్ల అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారన్నారు. మహిళలను అవమానపరిచే తీరును ఇప్పటికైనా కేటీఆర్ మానుకోవాలని హితవు పలికారు పొన్నం.

**బస్సుల్లో బ్రేక్ డ్యాన్సులు చేసుకోండి: కేటీఆర్**

మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు అల్లం వెల్లుల్లి, కుట్లు అల్లికలు వేసుకుంటే తాము వద్దనట్లేదని అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు, రికార్డు డ్యాన్సులు చేసుకోవచ్చున్నారు. బస్సుల్లో మహిళలు కొట్టుకుంటున్నారని డ్రైవర్లు, కండక్టర్లు కూడా కొట్టుకుంటున్నారని చెప్పారు. బస్సులు ఎక్కువ పెట్టండి. అవసరమైతే ఒక్కో మహిళకు ఒక్కో బస్సు పెట్టండని మాట్లాడారు.

# మహాత్మాగాంధీ గాంధీజీ స్ఫూర్తితో తెలంగాణ సాకారం: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

నిలిచిందని పేరొన్నారు. అన్ని రంగాల్లో సబ్బండ వర్గాల అభ్యున్నతి దిశగా దేశ పాలకులు కార్యాచరణను మరింత చిత్తశుద్ధితో అమలు చేయాలని, ఆ ఫలితాల సాధన ద్వారానే స్వాతంత్ర్య పోరాట త్యాగధనులకు మనం అర్పించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

# రక్షా బంధన్ సందర్భంగా టిజిఆర్టిసీ ప్రత్యేక ఆఫర్

మొదటి పేజీ తరువాయి


మహిళలకు రాఖీలు కట్టేందుకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. రాఖీలు, మిఠాయిల పంపిణీ కోసం ఆర్టీసీ ప్రధాన బస్ స్టేషన్లలో అదనంగా 100 కౌంటర్లను ఏర్పాటు చేయనుంది. బుకింగ్ చేసిన 24 గంటల్లో పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్పొరేషన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 490 బుకింగ్ కౌంటర్లు, 9,000 పార్శిల్ రవాణా వాహనాలు, 190కి పైగా కార్గో వాహనాలు నాలుగు నుండి పది టన్నుల సామర్థ్యంతో ఉన్నాయి. రాఖీలు, స్వీట్లను తెలంగాణలోనే కాకుండా పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు కూడా పంపవచ్చని అధికారులు తెలిపారు.

ఎంపిక చేసిన బస్ స్టేషన్లలో బుకింగ్ కౌంటర్లు 24 గంటలూ తెరిచి ఉంటాయి. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

# ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాహుల్ గాంధీ

## పాల్గొన్న తొలి ప్రతిపక్ష నేతగా చరిత్ర నమోదు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరుదైన ఘనత సాధించారు. దాదాపు 10 ఏళ్ల తర్వాత ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తొలి ప్రతిపక్ష నేతగా చరిత్ర సృష్టించారు. కాగా, 78వ స్వాతంత్ర్య వేడుకలను కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఎర్రకోట వద్ద నిర్వహించిన వేడుకల్లో ప్రతిపక్ష హెూదాలో రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెల్లని కుర్తా ధరించి ఒలింపిక్ పతక విజేతలతో కలిసి కూర్చుని అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న రాహుల్ పదేళ్ల తర్వాత స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తొలి ప్రతిపక్ష నేతగా రికార్డులకెక్కారు.



కాగా, గత కొన్నేళ్లుగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత హెూదా పొందేందుకు అవసరమైన స్థానాలు ఏ రాజకీయ పార్టీ సాధించలేదకపోయింది. దీంతో 2014 నుంచి 2024 వరకూ ఈ పోస్టు ఖాళీగానే ఉంది. ఇక ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుని 99 స్థానాలు గెలుచుకుంది. దీంతో లోక్‌సభలో బీజేపీ తర్వాత రెండో అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రతిపక్ష హెూదాను దక్కించుకుంది. ఈ క్రమంలో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎన్నికయ్యారు. ఈ హెూదాలోనే గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని పదేళ్ల తర్వాత ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తొలి ప్రతిపక్ష నేతగా రాహుల్ నిలిచారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## భారత్ మిత్రదేశాలలో అలజడి..

భారత్ టార్గెట్‌గా చైనా పాకిస్తాన్‌తో కలిసి కొత్త ఎత్తుగడలు వేస్తోంది. అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్‌లో అల్లర్లు, అశాంతి సృష్టించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. కోవిడ్ సమయంలో చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. ఇక చైనా లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. ఈ క్రమంలో చైనాకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగింది. దీంతో భారత భూభాగాలను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోంది. సరిహద్దులను మారుస్తూ మ్యాప్‌లు విడుదల చేస్తోంది. ఈ క్రమంలోనే కోవిడ్ సమంలో గాల్వన్‌లోకి చొచ్చుకొచ్చేందుకు చైనా సైన్యం యత్నించింది. దీనిని భారత సైన్యం దీటుగా తిప్పి కొట్టింది. అప్పటి నుంచి చైనాకు కంటిమీద కునుకు ఉండడం లేదు. భారత్‌ను ఎలాగైనా దెబ్బతీయాలని దొడ్డి దారిని ఎంచుకుంది. ఇందుకోసం భారత మిత్ర దేశాలను దూరం చేసే కుట్ర పన్నుతోంది. ఇందుకు పాకిస్తాన్ సహాయం తీసుకుంటోంది. అందులో భాగమే ప్రస్తుతం బంగ్లాదేశ్ అల్లరు. బంగ్లాలోని షేక్‌హసీనా ప్రభుత్వం భారత్‌తో మంచి స్నేహబంధం కొనసాగిస్తోంది. దీంతో దీనిని దెబ్బతీయడానికే చైనా పాకిస్తాన్ సహాయంతో కుట్ర పన్నింది. ఈ క్రమంలోనే రిజర్వేషన్ల అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. సోషల్ మీడియాలో ఈ రిజర్వేషన్లకు సంబంధించిన గొడవను వైరల్ చేస్తూ బంగ్లాదేశ్ యువతను రెచ్చగొట్టింది. ఈ క్రమంలోనే మూడు నెలలుగా జరుగుతున్న అల్లర్లు.. చివరకు ప్రధాని షేక్ హసీనాను గద్దె దించే వరకు వచ్చాయి. భయంతో ఆమె దేశం విడిచి పారిపోయేలా చేశాయి. రిజర్వేషన్ల అంశమే అల్లర్లకు కారణమైతే.. షేక్ హసీనా రాజీనామా తర్వాత అవి సద్దుమణగాలి. కానీ, ఇప్పటికీ అల్లర్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే వెయ్యి మంది వరకు మరణించారు. ప్రస్తుతం మైనారిటీలు, హిందువులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో ఆలయాలను ధ్వంసం చేశారు. హిందువులను చంపుతున్నారు. పరిస్థితి చూస్తుంటే ఈ అల్లర్ల ఉద్దేశం రిజర్వేషన్లు కాదని, దేశంలో అలజడి సృష్టిండచమే అని తెలుస్తోంది. తద్వారా భారత్‌లో అలజడి సృష్టించడమే అని తెలుస్తోంది అందుకే షేక్ హసీనా రాజీనామా చేసినా.. అల్లర్లు ఆగడం లేదు. భారత్‌తో బంగాదేశ్‌కు ఉన్న వ్యాపార సంబంధాలను దెబ్బతీయడం, భారత వ్యతిరేక ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా చైనా పాకిస్తాన్‌తో కలిసి కుట్ర చేసిందని తెలుస్తోంది. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల వివాదం నేపథ్యంలో.. నెలకొన్న అల్లర్ల వల్ల తన ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఆమె ఆర్మీ హెలికాప్టర్లో భారత్ చేరుకున్నారు. ఇంగ్లాండ్ దేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తనను తాను రాజకీయ శరణార్థిగా ఆమె ప్రకటించుకున్నారు. అయితే ఇంగ్లాండ్ నుంచి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో ప్రస్తుతం ఆమె భారత్ లోనే తల దాచుకుంటున్నారు. షేక్ హసీనా రాజీనామా తర్వాత కూడా ఆ దేశంలో అల్లర్లు తగ్గుముఖం పట్టలేదు. పైగా ఆ దేశానికి చెందిన సుప్రీంకోర్టు జడ్జి, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ లో మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానమంత్రి పదవికి రాజీనామా తర్వాత షేక్ హసీనా తొలిసారిగా నోరు విప్పారు. ఒక ఆంగ్ల పత్రికతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన ఆరోపణలు చేశారు. " నా దేశంలో నేను శవాల వేడుకను చూడాలని అనుకోలేదు. విద్యార్థుల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి కొంతమంది అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని భావించారు. దానికి నేను ఏమాత్రం అంగీకరించలేదు. అలాంటివి తట్టుకోలేక ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశాను. ఒకవేళ నేను సెయింట్ మార్టిన్ ద్వీపంలో అధికారాన్ని గనక అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో స్థానం ఇస్తే.. కచ్చితంగా ప్రధానమంత్రి పదవిలో ఉండేదాన్ని. ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ నేను ధైర్యంగానే ఉన్నాను. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం పని చేశాను. ఇప్పటికైనా ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అతివాదుల మాయలో పడకండి" అని షేక్ హసీనా ప్రకటించారు. బంగ్లాదేశ్లో నెలకొన్న అల్లర్ల వల్ల చాలామంది నాయకులు చనిపోయారు.. అవామీ లీగ్ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఆందోళనకారులు ధ్వంసం చేయడం వల్ల బంగ్లాదేశ్ ఓ సంక్షుభిత దేశంగా మారిపోయింది. అయితే త్వరలోనే షేక్ హసీనా బంగ్లాదేశ్ తిరిగి వెళ్తానని ప్రచారం జరుగుతోంది. దేవిశాన్ని ఆమె ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. అవామీ లీగ్ ధైర్యంగా నిలబడుతుందని ఆమె వెల్లడించారు. బంగ్లాదేశ్ సంక్షేమం కోసం తాను భగవంతుడికి ప్రార్ధనలు చేస్తున్నానని షేక్ హసీనా ఆ సందేశంలో వెల్లడించారు. ఆగస్టు ఐదు నుంచి బంగ్లాదేశ్లో అల్లర్లు తారాస్థాయిలో జరుగుతున్నాయి. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా గత వారమే రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆమె భారత్ లో ఉంటున్నారు. ఇంగ్లాండ్ లో ఆశ్రయం పొందడానికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు మాత్రమే కాదు గత ఏడాది మే నెలలో కూడా హసీనా సంచలన ప్రకటన చేశారు. "మనదేశంలో ఎన్నికలు సాఫీగా జరగాలంటే ఒక దేశానికి బంగాళాఖాతంలో స్థావరం కల్పించాలి. కానీ అది అంత సులభంగా జరగదని" హసీనా పేర్కొన్నారు. అప్పట్లో హసీనా చేసిన ప్రకటన సంచలనంగా మారింది. సరిగా ఏడాది గడవగానే నాడు ఆమె అన్న మాటలు నేడు పునరావృతమయ్యాయి. ఆమె తన పదవిని కూడా కోల్పోయారు. ఇక బంగ్లాదేశ్‌కు తర్వాత ఆర్థికసాయం, రుణాలు ఇచ్చి అక్కడ పాగా వేయాలన్నదే చైనా కుట్రగా తెలుస్తోంది. చైనా గతంలో మయన్మార్, శ్రీలంక, మాల్దీవుల్లోనూ ఇదే ఎత్తగడ వేసి సక్సెస్ అయింది. మయన్మార్‌లో ఆంగ్‌సాంగ్‌సూకీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చింది. సైనిక ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించింది. ఇక శ్రీలంకకు కూడా భారీగా రుణాలు ఇచ్చింది. అవి తీర్చలేని పరిస్థితిలో శ్రీలంకలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఆ దేశంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇక మాల్దీవులు కూడా ఇప్పటికే చైనా చేతుల్లోకి వెళ్లింది. గతంలో ఈ మూడు భారత మిత్ర దేశాలే. వీటిని భారత్‌కు దూరం చేయడమే లక్ష్యంగా పన్నిన కుట్రలో కొంత వరకు చైనా సక్సెస్ అయింది. అందుకే ఇప్పుడు మరో మిత్ర దేశమైన బంగ్లాదేశ్‌పై పడింది. సైలెంట్‌గా ఉంటూ అలజడి సృష్టిస్తోంది

## ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన రేవూరి

పరకాల, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లక్షలాది మంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన



నాడు అభివృద్ధి పరుగులు పెట్టించిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య నిర్మాణ ధ్యేయంగా ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

గీసుగొండ, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గీసుకొండ మండలం హజ్యా తండ, దస్రూ తండ, గోప్యా తండ, నందనాయక్ తండ, ఎస్ టి తండాల దూద్యా తండలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. ప్రకృతిని





ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాల్లో పాల్గొని, గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, మన ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం డప్పు వాయిద్యాల మధ్య మొలకల బుట్టలతో ఊరేగింపు చేస్తున్న గిరిజన యువతులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.

## రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డాక్టర్లు సమయపాలన పాటించి, అందుబాటులో ఉండాలి
- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో ఆసుపత్రి సూపర్ ఇండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్లు, వైద్య సిబ్బందితో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తుతం వైరల్ జ్వరాలతో ఆసుపత్రిలో ఎంత మంది వ్యాధి గ్రస్థుల వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షల అంశాన్ని ఆరా తీశారు. డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు.



గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 100శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందజేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. డయాగ్నస్టిక్ హబ్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, రోగులకు చేస్తున్న ప్రతి పరీక్ష వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఓ పి సేవల్లో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యాజువాలిటి, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లలో ఉన్న సౌకర్యం లు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేయు అసోసియేట్ ప్రొఫెసర్ నియామకంపై విచారణ జరపాలి

### ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నుంచి కేయూ ఇన్చార్జ్ వీసీకి ఉత్తర్వులు

హన్మకొండ కేయూ, ఆగష్టు 15 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత రిజిస్ట్రార్ ప్రొ. మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ గా నియామకంపై విచారణ జరపాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నుంచి కేయూ ఇన్చార్జ్ వీసీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సరైన అనుభవం లేకున్నా అప్పటి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టారని ఫిర్యాదులు అందాయి. మల్లారెడ్డిని అసోసియేట్ ప్రొఫెసర్ గా నియమించారంటూ హనుమకొండకు చెందిన కేఎన్ రెడ్డి అనే వ్యక్తి దాదాపు 15 రోజుల కిందట చీఫ్ సెక్రటరీతో పాటు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే నివేదిక పంపాల్సిందిగా ప్రస్తుత ఇన్చార్జ్ వీసీకి ఉత్తర్వులు (నెం. 1457/%ఖజు/ూ%2/2024) జారీ చేశారు.



అసిస్టెంట్ ప్రొఫెసర్ అనుభవం లేకుండానే?

ప్రొఫెసర్ మల్లా రెడ్డి గణితంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. కాగా నోటిఫికేషన్ తేదీ నాటికి ప్రొఫెసర్ పి. మల్లా రెడ్డికి నిబంధనల ప్రకారం అసోసియేట్ ప్రొఫెసర్‌కు అవసరమైన అర్హతలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటిఫికేషన్ నం. 04/2006, UGC నిబంధనలు-1998 ప్రకారం G.O.Ms.No ద్వారా అసోసియేట్ ప్రొఫెసర్‌కి నేరుగా రిక్రూట్‌మెంట్ కోసం మల్లారెడ్డికి అవసరమైన అర్హత లేదని సమాచారం.

పరిశోధన డిగ్రీలు పొందేందుకు వెచ్చించిన వ్యవధిని మినహాయించి బోధన, లేదా పరిశోధనలో ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న వారు మాత్రమే అసోసియేట్ ప్రొఫెసర్ గా అర్హులు అని ఉన్నప్పటికీ అప్పటి అధికారులు అదంతా పట్టించుకోకుండా మల్లారెడ్డిని అసోసియేట్ ప్రొఫెసర్ గా నియామకం చేశారని కేఎన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.

విచారణాదేశాలతో గందరగోళం.

ప్రొఫెసర్ మల్లారెడ్డి విషయంపై 25/6/2024న కేఎన్ రెడ్డి కేయూ వీసీ, హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేసినా పెద్దగా స్పందన లేకుండా పోయింది. దీంతోనే జులై 29, 30 తేదీల్లో కేఎన్ రెడ్డి మరోసారి ఫిర్యాదు చేశారు. వరంగల్ కాకతీయ యూనివర్శిటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి అక్రమ నియామకంపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో ఉన్నతాధికారుల నుంచి ఇన్చార్జ్ వీసీకి విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కాకతీయ యూనివర్సిటీలో తీవ్ర చర్చ జరుగుతోంది.

గతంలో వీసీ నియామకంపైనా వివాదం

కాకతీయ యూనివర్సిటీలో ఇదివరకు వీసీ నియామకంపైనా వివాదం చెలరేగింది. వీసీగా పని చేసిన ప్రొఫెసర్ తాటికొండ రమేష్ కు ప్రొఫెసర్ గా పదేళ్ల అనుభవం లేకుండా వైస్ ఛాన్స్ లర్ గా నియమించడం పట్ల వివాదం మొదలైంది. వీసీగా ప్రొఫెసర్ తాటికొండ నియామకం అయిన తొలి నాళ్లలోనే ఈ వివాదం తెర మీదకు రాగా, ఈ విషయంపై ఒకరు హై కోర్టుకు వెళ్లగా మరొకరు లోకాయుక్తను ఆశ్రయించారు. కాగా ఆ వివాదంలో తీర్పు వెలువడక ముందే వీసీల పదవీకాలం ముగిసి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పదవీ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు రిజిస్ట్రార్ పి. మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ నియామకంపై వివాదం తెర మీదకు రాగా, ఇది ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి.

## సీసీ రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



పరకాల, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): గురువారం పరకాల మున్సిపల్ పరిధిలోని 21వ వార్డ్ లో నూతన సిసి రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, పసుల లావణ్య రమేష్, ఎకు రాజు, సుదమల్ల రమేష్, ఏకు బొబ్బిలి, బొచ్చు రవికుమార్, బొచ్చు జెమిని, సాయి, తదితరులు పాల్గొన్నారు

## మల్లమ్మ కుటుంబ సభ్యులకు చల్లా పరామర్శ



దామెర, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): దామెర మండలం ఊరుగొండ గ్రామంలో రాగిడి మల్లమ్మ నిన్నటి రోజున మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మల్లమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండా ఎగురవేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధేయ మార్గంలోనే స్వరాష్ట్ర సాధన

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఎగరవేసిన మాజీ చీఫ్ విప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, ఉద్యమించారని అన్నారు. నాటి ఉద్యమ వీరుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వతంత్రం అని కొనియాడారు. గాంధీ, సుభాష్, భగత్‌సింగ్ వంటి మహనీయుల బాటలో పయణించాలని కోరారు, వారి ఆశయ సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశం, రాష్ట్రం ఉన్నతంగా ఎదగడంలో అందరం భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. దేశం ప్రజలందరు కుల, మత, ప్రాంత, లింగ, వర్ణ లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని కేసీఆర్ గాంధీజీ చూపిన అహింసా మార్గంలోనే నడపారని తెలిపారు. సాధించిన తెలంగాణ 10 ఏండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయణించిందని అన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ఘటనలు దేశానికి అన్ని వైపులా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కంకణబద్ధులై ఉండాలని కోరారు.



# జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.

ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ములుగు జిల్లా 2019 లో ఏర్పడినప్పటినుండి వెనుకబడిన జిల్లాగా ఉండగా ఇప్పుడు కొత్త మెరుగులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లుటకు నూతన ప్రణాళికలు రూపొందించాం. అందులో భాగంగా జిల్లాలో నూతన సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవననిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నవి. సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది. రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాష్ట్రంలోనే తొలిసారిగా నూతన ఆలోచనతో రెండు కంటైనర్ హాస్పిటల్స్ మరియు పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ సమ్మక్క– సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 110 కోట్లు వెచ్చించి ఒక కోటి 50 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతరను ముగించుకున్నాం. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

**మహాలక్ష్మి పథకం:–** ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. డిసెంబర్ 9వ తేది మహాలక్ష్మి పథకం ప్రారంభం నుండి ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 46లక్షల 66వేల 852 మంది మహిళలకు 25కోట్ల 10 లక్షల 71వేల 8వందల 23రూపాయలను ఖర్చు చేయడం జరిగినది. జిల్లా ప్రజల సౌకార్యార్థం జిల్లా కేంద్రంలో 2కోట్లు, మంగపేటలో 52 లక్షల నిధులతో మాడల్ బస్టాండ్, ఏటూరునాగారంలో 4.5కోట్లతో కొత్త బస్ డిపో నిర్మించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**వైద్య, ఆరోగ్య శాఖ:** పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృత పరిచి 10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకం లో భాగంగా జిల్లాలో 5లక్షల నుండి 10లక్షలకు పెంపు పథకంలో ఇప్పటి వరకు 3021 మందికి, 565 రకాల వైద్య సేవలకు గాను 6కోట్ల 28 లక్షల 45 వేల 804 రూపాయాల లబ్ధి జరిగింది. సీజనల్ వ్యాధుల నిర్మూలన కొరకు ఇంటింటి జ్వరం సర్వేలు ప్రతి 15 రోజులకు ఒక్క సారి నిర్వహించి, ఇప్పటి వరకు 44వేల 913గృహాలను సందర్శించి లక్ష 46 వేల 408 మందిని పరీక్షించడం జరిగింది, అందులో 31మలేరియా, 11డెంగి కేసులు నిర్ధారించి, వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడం జరిగినది.

అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం అందించుటకు రాష్ట్రం లోనే ఎక్కడ లేనివిధంగా నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనరులను సమ్మక్క– సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపుర్ లో, వాజెడు మండలం లోని ఏడ్చర్లపల్లిలో నిర్మాణం చేయడం జరిగినది.

**ప్రభుత్వ వైద్య కళాశాల:** ఈ సంవత్సరం వైద్య విద్యార్థుల అడ్మీషన్ కౌన్సిలింగ్ తదుపరి జిల్లాలో సెప్టెంబర్ మాసం లో ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడానికి ప్రత్యేక వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్తోపెడిక్స్, చెవి, ముక్కు, గొంతు, కంటి, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర ప్రత్యేక భోధన విభాగాలు, అధునాతన తరగతి గదులు, ల్యాబ్, లైబ్రరి, లెక్చర్ హాలులు, విద్యార్థులకు నివాస వసతి తో సహ అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగినది. జిల్లాలో వైద్య విద్యను అభ్యసించుటకు వచ్చే నూతన విద్యార్థులకు ఆహ్వానిస్తున్నాను.

**సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం:** ఈ విశ్వవిద్యాలయం కోసం దాదాపు 337 ఎకరాల భూమి కేటాయింపు చేయడం జరిగినది. ఈ నెలలో అడ్మిషన్లు చేపట్టి, వచ్చే నెలలో మొదటి బ్యాచ్ ప్రారంభం కానున్నది.

**ప్రజాపాలన కార్యక్రమం** : ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారెంటీలు పథకాలకు ప్రజల నుండి 99,364 దరఖాస్తులు రాగా ప్రతి దరఖాస్తును పరిశీలించి, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ ప్రజా పాలన మండల సేవా కేంద్రాల ద్వారా సరి చేయడం జరుగుతున్నది.

**విద్యుత్ శాఖ:** గృహ జ్యోతి పథకం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల వరకు 37వేల 478విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా జీరో బిల్లులు అందించడం జరిగింది. తద్వారా ఇప్పటి వరకు రూ. 5కోట్ల 77లక్షల 88వేల లబ్ధిదారులకు సబ్సిడీ కల్పించాము. జిల్లాలో 26వేల 106 వ్యవసాయ బావులకు 110 కోట్ల వ్యయంతో 24 గంటల ఉచిత విద్యుత్, 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయిబ్రాహ్మణులు, రజకులకు (సేలున్, దోభీఘాట్)లకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతున్నది.

**పౌర సరఫరాల శాఖ:** నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ భారంగా మారకుండా మహాలక్ష్మి పథకం లో భాగంగా జిల్లాలో 45 వేల 352 మందిని అర్హులుగా గుర్తించి, ఇప్పటి వరకు 500 రూపాయల చొప్పున 71 వేల 768 సిలెండర్లను డెలివర్ చేసి, 2కోట్లకు పైగా సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాలో జమచేశాం. జిల్లాలో ఇప్పటి వరకు రబీ, ఖరీఫ్ పంటలకు 144 కొనుగోలు కేంద్రముల ద్వారా ఒక లక్ష 47 వేల 907 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 20వేల 16మంది రైతులకు 323కోట్ల 09లక్షల రూపాయలను చెల్లింపు చేయడం జరిగింది.



**మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర:** ఆసియా ఖండములోనే అతి పెద్ద జాతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర అభివృద్ధి పనులు చేపట్టుటకు వివిధ శాఖలకు 110 కోట్లు రూపాయలను మంజూరి చేశాం. వివిధ శాఖల ద్వారా శాశ్వత, తాత్కాలిక పనులు చేపట్టి ఫిబ్రవరి 21వ తేది నుండి ఫిబ్రవరి 24వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, మేడారం మహా జాతరను ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది లేకుండా జాతరను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఒక కోటి 50 లక్షల మంది భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ జాతర నిర్వహణ ద్వారా మేడారం దేవస్థానమునకు 13 కోట్ల, 25 లక్షల 22వేల రూపాయలు ఆదాయం సమకూరింది.

**జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ:** గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో చేపట్టిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్స్ జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో, బొగత వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం మైక్రో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటుచేయడం జరుగుతుంది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు కల్పిస్తున్నాం. సర్కారు నిర్ణయంతో ఎక్కువ మంది మహిళలు రుణాలు తీసుకోవటానికి ముందుకొస్తున్నారు. మహిళా సంఘాలకు 2 లక్షల రూపాయల వరకు రుణ బీమా, 10 లక్షల వరకు ఇందిరా జీవిత బీమా పథకం ప్రవేశ పెట్టాం. ఇవి రెండు కొత్త పథకాలు.

మహిళా సంఘ సభ్యురాలు దురదృష్టవశాత్తు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమె చెల్లిస్తుంది. ఎస్.హెచ్.జి. లకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశం తో జిల్లాలోని 19వేల 645మంది విద్యార్థులకు ఏకారూప దుస్తులను వీరి ద్వారా కుట్టించి విద్యార్థులకు అందజేయడం జరిగింది. కుట్టు చార్జీలను జతకు 50రూపాయల నుండి 75 రూపాయలకు పెంచి ఇవ్వడం జరిగినది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 16 లక్షల 49 వేల పనిదినాలు కల్పించి, 63 వేల 468 మంది కూలీలకు 34 కోట్ల 17 లక్షల రూపాయలను వేతనంగా చెల్లించడమే కాకుండా, 2 కోట్ల 22 లక్షల రూపాయలను మెటీరియల్ కొరకు ఖర్చు చేయడం జరిగి%శీ%ది. బ్యాంకు లీకేజీ కింద 560 స్వశక్తి మహిళా సంఘాలకు 56 కోట్ల 30 లక్షల రుణాలు మంజూరు చేశాం. స్త్రీ నిధి కింద 37 వి.ఓ. లకు, 172 స్వశక్తి సంఘాల సభ్యులకు 6కోట్ల 2లక్షలు మంజూరు చేశాం. ఆసరా పెన్షన్ పథకం ద్వారా 39 వేల 103 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 55 లక్షలు ప్రతి నెల పంపిణీ చేస్తున్నాం.

**జిల్లా పంచాయతీ శాఖ** : జిల్లాలోని 174గ్రామ పంచాయితీ లలో ట్రాక్టర్ల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి, డంపింగ్ యార్డులకు తరలించి గ్రామంలో పరిశుభ్రంగా ఉంచుతూ, నీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా వన మహోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీ, పల్లె ప్రగతి వనం లో, గ్రామాల్లో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీటి సరఫరా చేయడం జరుగుతున్నది. గత నెలలో కురిసిన భారీ వర్షాలతో పలు గ్రామ పంచాయితీలలో వరద నీరు చేరడం వలన ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలను తరలించి, త్రాగునీరు అందించాం. యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ద పనులు చేపట్టి, ప్రజలు అంటు వ్యాదుల భారీన పడకుండా చర్యలు తీసుకోవడం జరిగినది. పారిశుద్ధ కార్మికులకు మునుపు ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను చెల్లిస్తుంది. అందులో భాగంగా జూలై మాసం వరకు 5 కోట్ల 51 లక్షల 95 వేల రూపాయలను చెల్లింపు చేయడం జరిగినది. జిల్లాలోని గుత్తికోయ నివాసాలకు కొత్త బోర్లను, హ్యాండ్ పంపులను సమకూర్చి తాగు నీటిని సరఫరా చేసి చిరకాల సమస్యను పరిష్కరించడం జరిగినది.

**స్వచ్ఛ దనం పచ్చదనం :** పారిశుధ్య నిర్వహణ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 5 నుండి 9వ తేదీ వరకు చేపట్టిన కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో అన్ని గ్రామపంచాయతీలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 659 కిలో మీటర్ల రోడ్డు, 346 కిలో మీటర్ల డ్రైనేజీ కాలువలు, 207 లోతట్టు ప్రాంతాల శుభ్రం మరియు 117 శిథిలావస్థలో ఉన్న గృహాల తొలగింపు చేపట్టడం జరిగినది. అన్ని గ్రామ పంచాయతీలలో 6615 మంది శ్రమదానం చేయడం జరిగినది. వర్షపు నీరు నిలువ ఉండే 120 ప్రాంతాలను గుర్తించడం జరిగినది. 611 త్రాగు నీటి వసతులను శుభ్ర పరచడం జరిగినది. అన్ని గ్రామ పంచాయతీలలో క్లోరినేషన్ చేయడం మరియు 64 వేల 477 ఆయిల్ బాల్స్ వేయించడం జరిగినది. ఆంటీ లార్వా కెమికల్స్ మరియు ఫాగింగ్ చేయించడం జరిగినది. ఫీవర్ సర్వే ద్వారా 340 కేసులను గుర్తించడం జరిగినది. స్టెరిలైజేషన్ కొరకు 3458 కుక్కలను గుర్తించడం జరిగినది. 43వేల 405 గృహాలకు 6 మొక్కల చొప్పున ఒక లక్ష 73 వేల 620 మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. 213 లోకేషన్లలో మొక్కలు నాటుటకు గాను 57 వేల 205 మొక్కలు, కమ్యూనిటీ ప్లాంటేషన్ కొరకు 1102 ప్రాంతాలలో 46 వేల 052 మొక్కలు, 284 విద్యా సంస్థలలో నాటుట కొరకు 18 వేల 975 మొక్కలను పెట్టడం జరిగినది.

**వ్యవసాయ శాఖ :–** వ్యవసాయ రంగం సంక్షేమంలో కూరుకొని అల్లాడిన రైతుల్లో తిరిగి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాలు తేది.12-12-2018 నుండి తేది.09-12-2023 లోపు తీసుకున్న రైతులకు మొదటి, రెండవ విడతల్లో 19 వేల 644 రైతులకు 137కోట్ల 41 లక్షల వంట రుణమాఫీ చేయడం జరిగింది. 3 వ విడతగా ఈ రోజు 2 లక్షల వరకు ఋణామాఫీ చేయడం జరుగుతున్నది.

రైతు బీమా పథకం కింద జిల్లాలో 243 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల చొప్పున 12కోట్ల 15లక్షలను రైతుల నామినిల కుటుంబ ఖాతాలో జమ చేయడం జరిగింది. పి.ఎం. కిసాన్ పథకం కింద జిల్లాలో ఈ సంవత్సరం 4కోట్ల 71లక్షలను, 23వేల 565 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.

**పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ:** జిల్లాలో సి.ఆర్.ఆర్. పథకం ద్వారా 8 కోట్ల 69లక్షలతో 7 రోడ్లు, ఎం.ఆర్.ఆర్ పథకం ద్వారా 13కోట్ల 87లక్షలతో 15 రోడ్లు మంజూరు చేయడం జరిగినది. పనులు వివిధ దశలలో పురోగతి లో ఉన్నవి. గ్రామాలలోని 42 రోడ్ల మరమత్తులకు గాను ఎం.ఆర్.ఆర్ పథకం ద్వారా 70కోట్లు, సి.ఆర్.ఆర్. పథకం ద్వారా 22 రోడ్లకు గాను 45కోట్లతో పనులు మంజూరు కాబడినవి. అంతే కాకుండా సుమారు 250కోట్ల అంచనా వ్యయంతో సి.ఆర్.ఆర్., ఎం.ఆర్.ఆర్ పథకాల ద్వారా వివిధ రోడ్డు పనులు చేపట్టుట జరుగుతున్నది. ఎం.జి.యస్.ఆర్.జి.యస్. పథకం ద్వారా 17కోట్ల 16లక్షలతో 171 సి.సి. రోడ్ల పనులు చేపట్టడం జరిగినది.

**రహదారులు, భవనముల శాఖ:** జిల్లాలో ఎస్టి.యస్.డి.ఎఫ్, ఆర్.డి.ఎఫ్, తదితర పథకాల ద్వారా 68 పనులకు గాను 370 కోట్ల 98లక్షల నిధులు మంజూరు చేయడం జరిగినది. సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవనం (కలెక్టరేట్), రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిమిత్తం 63 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగినది. శరవేగంగా నిర్మాణం పనులు జరుగుచున్నవి.

**నేషనల్ హైవే:** 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డు ను జిల్లా పరిధిలో జంగాలపల్లి నుండి మచ్చాపూర్, చల్వాయి, గోవిందరావుపేట, పస్ర వరకు రెండు లేన్లను నాలుగు లేన్లుగా రోడ్డు వెడల్పు చేయుటకు 300 కోట్లు మంజూరు అయినవి. పనులు వివిధ దిశలలో జరుగు చున్నవి.

**గిరిజన అభివృద్ధి శాఖ:** గిరిజన భవనములు, ఎన్ఆర్హెచ్ఎం, బిటిరోడ్స్ ,స్కూల్స్, వసతి గృహముల మరమ్మతులు జి.పి. మోడల్ స్కూల్స్ గురుకులములకు 106 కోట్ల 37లక్షల 69 వేలతో 424 పనులు మంజురుకాగా, 359 పూర్తి అయినవి. మిగతా పనులు పురోగతిలో ఉన్నవి.

**నీటి పారుదల శాఖ** : గత సంవత్సరం వానాకాలం, యాసంగి ఆయకట్టు కొరకు 1, లక్ష 63 వేల 350 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగినది. ఈ సంవత్సరం వానాకాలంనకు గాను 1లక్ష 4వేల 838 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం జరుగుతున్నది. దేవాదుల ఎత్తిపోతల పథకం కింద స్టేజ్ 1, 2కింద 7.50 లక్షల ఎకరాల ఆయ కట్టు స్థిరీకరణ జరుగుతుంది. రామప్ప, లక్నవరం గ్రావిటీ కెనాల్ కోసం లక్నవరం సరస్సు కింద 8 వేల 700 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 14 కోట్ల 53 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది.

**మిషన్ భగీరథ:** మిషన్ భగీరథ బల్క్ సరఫరా ద్వారా జిల్లాలో 981 కి.మీ పైప్ లైన్ పూర్తి చేసి 480 ఆవాసాలకు త్రాగునీరు అందించుటకు ప్రభుత్వం 353 కోట్ల 89లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 148 కోట్ల 3లక్షలతో జిల్లాలో 1209.23 కి.మీ. పైపులైన్లతో 600 ఓ.హెచ్. ఎస్.అర్. ల నిర్మాణాలు పూర్తి చేసి, 88,029 గృహాలకు నల్ల కనెక్షన్లను ఇచ్చి త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతున్నది. జిల్లాలో ఇంటింటికి నల్లా పథకం లో భాగంగా ఇప్పటి వరకు నల్లా కనెక్షన్లు లేని ఇండ్లను గుర్తించుటకు సర్వే చేయించడం జరిగింది.

**మహిళా, శిశు సంక్షేమ శాఖ:** నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే జిల్లా లోని 92 మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసి, మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించడం జరిగినది. అంతే కాకుండా అంగన్వాడి టీచర్లు, ఆయాలకు పదవి విరమణ ప్రయోజనాలు కల్పిస్తున్నాం. జిల్లాలో బాలికల కొరకు బాలసదనం ఏర్పాటుకు గాను ప్రభుత్వం ఒక కోటి 35 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగినది.

జిల్లాలోని 640 అంగన్వాడి కేంద్రాలకు ప్రి స్కూల్ కిట్స్, 60 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ ఫర్నిచర్ అందించడం జరిగింది. బాల సదనం భవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి, 34లక్షల 93వేల 500 రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమం కోసం ఈ ఆర్ ఎస్ స్కీం ద్వారా ఇద్దరూ ట్రాన్స్ జెండర్ పర్సన్ కి 50 వేల చొప్పున లబ్ది చేకూర్చడం జరిగింది. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రభుత్వ వృద్ధ ఆశ్రమ భవనం నిర్మాణం జరుగుతున్నది. సఖి కేంద్రం ద్వారా 561మంది మహిళలకు వివిధ రకాల సేవలు అందించడం జరిగింది. 3వేల 796 మంది గర్భిణి స్రీలకు, పాలిచ్చే తల్లులకు ప్రతి రోజు పోషక ఆహారభోజనం, పప్పు, కూరగాయలు పాలు, గుడ్డుతో కూడిన ఒక పూట సంపూర్ణ బోజనాన్ని అందిస్తున్నాము. అంగన్వాడి కేంద్రాలను కార్పొరేట్ స్కూల్లకు దీటుగా అన్ని హంగులతో జిల్లాలో తొలి విడతలో 60 అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దడం జరుగుతున్నది.

అమ్మ మాట– అంగన్వాడి బాట కార్యాక్రమంలో భాగంగా మహిళా శక్తి సంఘాల ద్వారా అన్ని అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు రంగు రంగుల యూనిఫారాలు కుట్టించి సరఫరా చేయడం జరిగింది. 9వేల 660మందికి 7నెలల నుండి 3సం.ల లోపు చిన్నారులకు నెలకు 2.5కేజీల బాలామృతముతో పాటు 16 గుడ్లను అందిస్తున్నాము. 6వేల 729మందికి 3 నుండి 6 సం.ల లోపు పిల్లలకు ఒక గుడ్డు అన్నము, పప్పు, కూరగాయలు, స్నాక్స్ ప్రతి రోజు పంపిణి చేయడం జరుగుతున్నది. వికలాంగుల కోసం సదరం సర్టిఫికెట్లు పొందే ప్రక్రియను సులభతరం చేసాము. గతంలో కేవలం 7 రకాల వైకల్యాలను మాత్రమే సదరం క్యాంపులలో గుర్తించే వారు. ఇప్పుడు 21 రకాల వైకల్యాలను గుర్తించి సర్టిఫికెట్లను జారి చేస్తున్నాం.

**షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ**: జిల్లాలో పాఠశాల స్థాయిలో 6 ప్రి మెట్రిక్ వసతి గృహాలలోని 343 మంది విద్యార్థులకు 14లక్షల 28వేల ఖర్చు చేయడమైనది. పోస్ట్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 1420 మంది విద్యార్థులకు 15లక్షల 85 వేలు ఖర్చు చేయడమైనది. కులాంతర వివాహం చేసుకున్న10 జంటలకు నగదు ప్రోత్సాహం కింద రూ. 25లక్షలు అందించడం జరిగినది.

**వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ:** జిల్లాలో 6 ప్రి, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో ప్రస్తుతం 395 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరి కోసం 14లక్షల 15వేల రూపాయలు ఖర్చు చేయడమైనది. జిల్లాలో 1252 విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఫీజు రియంబర్స్ మెంట్ కోసం ఒక కోటి 54లక్షల 65వేలు ఖర్చు చేయడమైనది.

**మైనారిటీ సంక్షేమ శాఖ :** మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవననిర్మాణం కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగినది. పోస్ట్ మెట్రిక్ ఉప కార వేతనం కింద విద్యార్థులకు గాను 6లక్షల 23వేలు మంజూరు చేయడం జరిగినది.

**రెవెన్యూ శాఖ :** 2024-25 సంవత్సరంలో కళ్యాణ లక్ష్మీ/ షాదీముబారక్ పథకాల క్రింద వివాహాలు జరిగిన పేద కుటుంబాలకు రూ. 1 లక్ష 116/–ల చొప్పున కోటి 91లక్షల 22వేల రూపాయలను 191 మంది లబ్ధిదారులకు అందించడం జరిగినది.

**ధరణి:** జిల్లాలోధరణి పోర్టల్ లో 11 వేల 584 దరఖాస్తులు రాగా 10వేల 961 పరిష్కరించబడినవి. భూ సమస్యల పరిష్కారం దిశగా నూతన రెవెన్యూ చట్టం అమలు ముసాయిదాను తయారు చేసి ప్రజల నుండి అభిప్రాయలు సేకరించడం జరుగుతున్నది.

**ఇందిరమ్మ ఇండ్లు** : నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోంది. ఇందులో బాగంగా మన జిల్లాకు 3790 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.

**అటవీ శాఖ:** వనమహోత్సవములో భాగంగా 174 గ్రామపంచాయితీలలో 13 లక్షల 44 వేల మొక్కలను నాటడం జరుగుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖలలోని నర్సరీలలో 26 లక్షల 40 వేల మొక్కలను పెంచడం జరిగినది.

**ఉద్యానవన శాఖ:** సూక్ష్మ నీటి సేద్య పథకంలో భాగంగా 125 మందికి 395.36 ఎకరాలలో 87లక్షల 56వేల విలువైన బిందు సేద్యం పరికరాలు ఇవ్వడం జరిగినది. సమీకృత జాతీయ నూనె గింజల, పామ్ ఆయిల్ పథకంలో భాగంగా 269 మంది రైతులకు 859.48 ఎకరాలలో పరిపాలన అనుమతితో 32లక్షల 55వేల రూపాయలను సబ్సిడీ ఇవ్వడం జరిగినది.

**విద్యాశాఖ:–** ఈ సంవత్సరం ఇంటర్మీడియెట్ ఫలితాలలో ములుగు జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థిని, విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు. వెంకటాపురం లో కొత్తగా ఇంటర్ మీడియట్ కళాశాలను ప్రారంభించుకోవడం జరిగినది. జిల్లాలో ఉన్న 7 కళాశాలలకు టాయిలెట్ బ్లాక్స్, 39 లక్షల తో ప్రహరీ గోడ, ఐరన్ గ్రీల్స్ కల్పించడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించగా జిల్లాలో 246మందికి లబ్ధిచేకూరడం జరిగినది. కొత్తగా మంగపేట, కన్నాయి గూడెం లలో కే.జీ.బి.వి, భవనాలను నిర్మించుకొని ప్రారంభించుకోవడం జరిగినది. జిల్లాలోని 552 పాఠశాలకు గాను 318పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా 8కోట్ల 42లక్షలు మౌలిక వసతుల కల్పన కొరకు ఖర్చు చేయడం జరిగినది. 42వేల 816మంది విద్యార్థిని, విద్యార్థులకు 1లక్ష 71వేల 260పాఠ్యపుస్తకలు, 95వేల 913నోట్ బుక్స్, ఉచితంగా అంధిచడం జరిగింది.

**పోలిస్ శాఖ:–** ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



# రాష్ట్ర అటవీ అభివృద్ధి పొదెం వీరయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య జిల్లా కేంద్రంలోని డా బి ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీష్ పాలన నుండి మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు జరిగిన సంగ్రామంలో ప్రాణాలను తృణపాయం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనం సాగిస్తున్నదని, సంపద సృష్టించడం సృష్టించిన సంపదను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించామని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో పొరపాట్లును సరిచేసేందుకు అన్ని ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రోత్సాహకాలను కల్పిస్తున్నామని, రైతుకు పెట్టుబడి సమస్య లేకుండా చూడడం, పండించిన పంటలకు భద్రత కల్పిస్తూ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు దక్కేలా ప్రభుత్వం బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్దపేట వేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్తు, రైతుబీమా, రుణాలు మాఫితో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫై చేసి, అప్పుల భాద నుండి రైతులకు విముక్తి కలిగించామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేసిందని రెండు విడతలుగా చేసిన రుణమాఫీలో 25 వేల 256 మంది రైతులకు 194 కోట్ల 56 లక్షల రూపాయలు మాఫి జరిగిందని తెలిపారు. అన్నదాత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు వార్షిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ రైతుబీమా అమలు చేస్తున్నామని, జిల్లాలో 83 వేల 745 మంది రైతులకు బీమా చేశామని అన్నారు. మరణించిన 317 మంది రైతులకు 15 కోట్ల 85 లక్షలు బీమా పరిహారం చెల్లించామని తెలిపారు. మహిళలకు ట్రాన్‌అండర్లుకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 54 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా 27 కోట్ల 5 లక్షల రూపాయల లబ్దిచేకూరిందని అన్నారు. మహాలక్ష్మి గ్యాస్ పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తున్నామని 86 వేల 635 గ్యాస్ సిలెండర్లు సరఫరా చేసి 2 కోట్ల 42 లక్షల రూపాయలు సబ్సిడిని చెల్లించామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి, నిరుపేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లాలో 842 మందికి రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా కోటి 44 లక్షల ఖర్చుతో నెట్వర్క్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టామని, ఈ పథకం క్రింద మన నియోజకవర్గానికి 3 వేల 500 గృహాలు మంజూరు కానున్నాయని తెలిపారు. 265 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని బాలికలకు మరుగుదొడ్లు నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, 423 పాఠశాలల 20,923 మంది విద్యార్థులకు 1,51,510 పాఠ్య పుస్తకాలు, 1,23, 811 నోట్ బుక్స్ ఉచిత పంపిణీ చేసినట్లు తెలిపారు. 20,923 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, జిల్లాలో 49,251 మంది లబ్దిదారులకు కోటి 66 లక్షల రూపాయలు సబ్సిడి మంజూరు చేశామని అన్నారు. పరిశ్రమలు స్థాపనకు రాయితీలు కల్పిస్తున్నామని, గణపురం మండలం, మైలారం గ్రామంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు శంఖుస్థాపన జరిగిందని అన్నారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు ద్వారా



ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయ న్నారు. టిఎస్ఐపాస్ ద్వారా 25 యూనిట్లుకు 46 అనుమతులతో 58 కోట్ల 88 లక్షలు కాగా 285 మందికి ఉపాధి లభించనుందని, టి ఐడియా, టి ప్రైడ్ పథకాల ద్వారా 11 యూనిట్లుకు 37 లక్షల 33 వేలు సబ్సిడి మంజూరు చేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ పారిశ్రామిక వేత్తలకు టి ప్రైడ్ పథకం ద్వారా 44 యూనిట్లుకు 7 కోట్ల 41 లక్షల సబ్సిడి మంజూరు చేశామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంభనకు మహిళాశక్తి చేపట్టామని, మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధికి 13 రకాల అవకాలు కల్పించామని, ఈ పథకానికి 14,561 మందికి ఉపాధి కల్పన లక్ష్యం కాగా 4,877 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిరంతరాయంగా జరగాలని పల్లెలు, పట్టణాలు స్వచ్ఛతను-పచ్చదనాన్ని పెంపొందించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టాదారు పేరు సరిచేయడం, విస్తీర్ణం, భూమి రకం, మిస్సింగ్ సర్వే నెంబర్లు ప్రక్రియలో మార్పులు చేర్పులకు ఆన్లైన్ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికపుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు 39,796 దరఖాస్తులు రాగా 36,622 దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు. రామప్ప చెరువు నుండి ములుగు, ఘన్పూర్ వరకు 20 కోట్లతో చేపట్టిన డైరెక్ట్ ఫీడర్ ఛానల్ పనులు పురోగతిలో ఉన్నాయని, 10.21 కోట్లతో చేపట్టిన చలివాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 24,262 వృద్ధాప్య, 886 చేనేత, 6755 ధివ్యాంగుల, 21966 వితంతు, 1651 కల్లుగీత, 46 బీడీ కార్మికుల, 1226 ఒంటరి మహిళల, 38 ఫైలేరియా, 20 డయాలసిస్ ఫించను దారులకు ప్రతి నెలా 13 కోట్ల 37 లక్షల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. బ్యాంకు లింకేజ ఈ ఆర్థిక సంవత్సరానికి 6384 సంఘాలకు 255.82 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1328 సంఘాలకు 116.44 కోట్లు మంజూరు చేశామని అన్నారు. స్త్రీనిధి రుణాలు 24.56 కోట్లు లక్ష్యం కాగా 6.54 కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో మిర్చి పండించే 381 మహిళా రైతులకు 3 లక్షల మంజూరుతో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చేర్పాటు చేశామని, 10 మండలాల్లో కస్టం హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొక్కలు మానవాళి మనుగడకు జీవనాధారమని, అంతరించి పోతున్న అడవులతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటున్నదని. గ్రహించిన ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు వనమహోత్సవం చేపట్టిందని, 26.128 లక్షల మొక్కలు నాటడం లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. పచ్చదనం పెంపునకు ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖ





పరిధిలో ఉన్న 11 ప్రీ మెట్రిక్, 2 పోస్ట్ మెట్రిక్ వసతిగృహాలల్లో 693 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, మెస్ చార్జీలు క్రింద 374640, ఆర్టిఎఫ్ 770420 రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. 5 నుండి 8వ తరగతి చదువుతున్న బాలురకు వేయి రూపాయలు, బాలికలకు 1500 వందలు మంజూరు చేశామన్నారు. రాజీవ్ విద్యా దీవెన ద్వారా 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు 3 వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ద్వారా 5 ప్రీ మెట్రిక్ వసతిగృహాల్లో 306 మంది, రెండు పోస్ట్ మెట్రిక్ వసతిగృహాల్లో 105 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించామన్నారు. ఎంటిఎఫ్ ద్వారా ఉపకార వేతనాలు 40 లక్షలు, ఆర్టిఎఫ్ ద్వారా 37.50 లక్షలు, ఈబిసి విద్యార్థులకు 1.50 వేలు మంజూరు చేశామని తెలిపారు. మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉన్న మైనార్టీస్ గురుకుల పాఠశాలలో 350 మంది, కళాశాలలో 90 మంది విద్యార్థులకు వసతితో పాటు విద్యనందిస్తున్నామని, 96 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు 7.23.లక్షలు మంజూరు చేశామని, ముఖ్యమంత్రి విదేశీ విద్యా నిధి పథకం క్రింద ఒక విద్యార్థికి 10.60 లక్షలు మంజూరు చేశామని అన్నారు. చర్చిలకు ప్రహరిలు నిర్మాణానికి 8.49 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 842 మందికి రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 1.44 కోట్ల ఖర్చుతో నెట్వర్క్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. ఔషధి కార్యక్రమంలో 371874 మందికి చికిత్సలు చేసినట్లు తెలిపారు. టి హబ్ ద్వారా 95475 మందికి పరీక్షలు నిర్వహించామని, మహాదేవపూర్, చిట్యాలలో బ్లడ్ స్టోరేజి యూనిట్లు ఏర్పాటు, కాటారం, మహాదేవపూర్ లో బర్త్ కంట్రోల్ రూములు, 63 ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 1559 మందికి డయాలసిస్ సేవలు అందించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీల నమోదు, పరీక్షలు 99 శాతం జరుగుతున్నాయని, ఏప్రిల్ నుండి జూలై మాసం వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 935 ప్రసవాలు జరిగాయని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేశామని, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు ఇస్తున్నామని, వ్యాధులు నియంత్రణకు ఊరూరా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తక్షణ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.

రెండు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 644 అంగన్వాడీ కేంద్రాలున్నాయన్నారు. 55 మిని అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేశామని 644 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 4631 మంది గర్భిణిలు, బాలింతలకు, 11417 మంది 6 నెలలు నుండి 3 సంవత్సరాలున్న చిన్నారులకు, 3 నుండి 6 సంవత్సరాలున్న 8692 మంది ప్రీ స్కూల్ చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 10 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 82.50 లక్షలు మంజూరు చేశామని, 20 లక్షలతో 34 అంగన్వాడీ కేంద్రాలకు రంగులు వేయించామని, 12 అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి 2.40 కోట్లు మంజూరు చేశామని అన్నారు. 3558 మంది చిన్నారులకు యూనిఫామ్స్ అందచేశామని, దివ్యాంగులకు 65 లక్షల విలువ గల ఉపకరణాలు పంపిణీ చేశామని తెలిపారు. 1.10 కోట్లతో బాలల సంరక్షణ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, అలాగే 65 లక్షలతో సఖి భవన నిర్మాణం చేపట్టామని అన్నారు. మహిళా సాధికారిత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహింస్తున్నామనిపేర్కొన్నారు.

## రామప్ప జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా జెండా పండుగ వేడుకలు



వెంకటాపూర్,ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలం పాలంపేటగ్రామంలోని జర్నలిస్ట్ కాలనీ వద్ద గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా పండుగను వెంకటాపూర్ జర్నలిస్ట్ లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామప్ప జర్నలిస్ట్ సొసైటీ అధ్యక్షులు బేతి సతీష్ యాదవ్ జెండా ను ఎగురువేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జర్నలిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు రామిడి కృష్ణా రెడ్డి, నూనె నరేష్, ఒద్దుల మురళీ, దేసిని మహేందర్, అలుగొండ రమేష్, పిల్లలమర్రి శివరాం, దండపల్లి సారంగం, రంగిశెట్టి రాజేందర్, తీగల యుగంధర్, ఎండి రఫీ, గోరంటాల విజయ్ ఆకుల రామకృష్ణ, మామిడిశెట్టి ధర్మ తేజ, కాందికొండ అశోక్, బిరిల్లీ రవిరాజా, సామల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




హన్మకొండ, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ గుండ్ల సింగారంలో 78వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మోలుగురి అశోక్ జాతీయ జెండాను నిర్వహించారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు.. దేశం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన జాతీయోద్యమ వీరుల స్ఫూర్తితో నేటి యువత నమస్ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేయాలని, నాటి వీరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిండా ముంచిందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను కూడా పీకుతుందని, దీనికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు ఓర్సు సంతోష్, ఎం. సతీష్,ఎస్, విక్రమ్,అంజి, అజయ్, బాబు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ డా. జాటోతు రాంచందర్





మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకలలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్, పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో,డేవిడ్‌లి, తదితరులు అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, కెజీవిబి మహబూబాబాద్, గూడూర్, జడ్పీహెచ్ఎస్, చెర్లపాలెం, మహబూబాబాద్, టీజీఎస్ఆర్ఎస్ , తదితర పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శంచిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యా శాఖ, వైద్య ఆరోగ్యశాఖ,( 108, 102,) వాహనాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ , బాల రక్ష, 181, వాహనాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వ్యవసాయ ఉద్యాన శాఖ, రోడ్డు రవాణా సంస్థ, శకటాల ప్రదర్శన, పోలీస్, హార్టికల్చర్ సెరికల్చర్, వ్యవసాయ, మహిళ శిశు సంక్షేమ, డి ఆర్ డి ఏ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖలు, గిరిజన శాఖ, సివిల్ సప్లై, ఎక్సైజ్ , మిషన్ భగీరథ, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు స్టాల్స్ (ఎగ్జిబిషన్స్) ఏర్పాటు చేశారు. ఉత్తమ ఉద్యోగులు, ఇంటింటా ఇన్నోవేటర్స్, సాంస్కృతిక ప్రదర్శనలకు , పదవ తరగతి 100శాతం ఉత్తీర్ణత సాధించిన (11) మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిణి అలివేలు, జిల్లా స్థాయి అధికారులు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కుమ్మరిసంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

ములుగు, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): గురువారం రోజున ములుగు జిల్లా కుమ్మరిసంఘ భవనం (ఇంచర్ల ఎర్రిగట్టమ్మా ) దగ్గర గౌరవ సలహాదారులు కొమరపాలేం ధర్మారావు ప్రజాపతి సూచనమేరకు జిల్లా అధ్యక్షులు చెల్పూరి రాజుకుమార్ ప్రజాపతి అధ్యక్షతన కుమ్మరుల విశిష్టతను తెలియ చేస్తూ ప్లాస్టిక్ రహిత 78వ స్వాత్రంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల, ఎంతో మంది త్యాగాలా ఫలితంగా ఇప్పుడు మనం అనుభవిస్తున్న జీవితం కాబట్టి ప్రతి ఒక్కరు సోదర భావంతో మేలుగుతు దేశ అభ్యునత్తికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజేందర్ ప్రజాపతి , ఓదెల మొండయ్యప్రజాపతి, మండల అధ్యక్షులు శనిగరపు గణేష్ ప్రజాపతి, కొత్తపల్లి బిక్షపతి ప్రజాపతి, మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పైడిపాలా రమేష్ ప్రజాపతి, ముఖ్య అతిధులు మచ్చపూర్ మాజీ సర్పంచ్ రేగురి రవీందరరెడ్డి, గుమ్మడి ప్రసాద్, దయాకర్ రావు, మరియు ఇతర కుమ్మరికుల సభ్యులు అన్నారపు తిరుపతి, ఓదెల భాస్కర్ ప్రజాపతి, నేదునూరి ఈశ్వర్, ఆర్ఎంపీ సలీమ్, లక్ష్మి, దుర్గ మరియు మీడియా పాత్రికేయులు ముప్పారపు రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

ములుగు, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా తెలంగాణ భవన్ లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరైనారు. 78వ స్వాతంత్ర దినోత్సవని పురస్కరించుకొని లక్ష్మణ్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ములుగు జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను గౌరవించుకొని వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గారు ప్రదీప్ రావు జంపన్న ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్ రమణ రెడ్డి స్వామి రావు సత్యనారాయణ మోహన్ కవ్వంపల్లి బాబు అమర్ సింగ్ వలీబాబా గడ్డమిది భాస్కర్ కొగిలా మహేష్ విజయ్ రామ్ నాయక్ రమేష్ రెడ్డి జాటోత్ లాలు రాములు ఎంపీటీసీలు సర్పంచ్ లు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంకు వద్ద ఎగరని జాతీయ జెండా



అమరచింత, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని స్థానిక యూనియన్ బ్యాంకు వద్ద నేడు 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని యూనియన్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ అధికారులు యూనియన్ బ్యాంక్ ఆవరణంలో జాతీయ జెండా ఎగర వెయ్యలేదు. జాతీయ జెండా ఎగరేయకుండా అనుమాన పరచాలని సర్వత్ర బ్యాంక్ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళులు



ఆత్మకూరు, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డిల వర్ధంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి ఘాట్ దగ్గర మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండలం అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విజయభాస్కర్ రెడ్డి కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ ముఖ్య నాయకులు ప్రముఖులు, పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

# జిల్లా కలెక్టరేట్ కార్యాయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ



వరంగల్ జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కార్యాయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గురువారం జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఏవో అబిడ్ అకి, పర్యవేక్షకులు రమేష్, చంద్రశేఖర్, మంజుల, పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పాలకవీడు , ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానిపురం దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని సంస్థ కర్మాగారం నందు మరియు కంపెనీ పాఠశాల నందు యజమాన్యం వారి తరఫున సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగ మల్లేశ్వర రావు ప్రాసెస జిఎం ఎండి మస్తాన్ మరియు కంపెనీ సీనియర్ ఉద్యోగి మేకల సురేందర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా జెండా ఎగరవేసి కంపెనీ కార్మికులు స్టాఫ్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లి దండ్రులు సెక్యూరిటీ సిబ్బందితో కలిసి ముక్త కంఠంతో జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ సహనంతో సమిష్టి కృషి తో అలుపెరగని పోరాటంతో స్వాతంత్రం సాధించుకున్న మన దేశం మనతోపాటు స్వాతంత్ర్యం తెచ్చుకున్న మిగతా దేశాల కంటే ఎన్నో రేట్లు అభివృద్ధిని సాధించామని మరింత ఖుషితో అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేసి స్ఫూర్తిని నింపగా డెక్కన్ సిమెంట్స్ పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేష ధారణతో సంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకొని దేశభక్తి స్ఫూర్తి కి మరింత వన్నె తెచ్చారు ఈ సందర్భంగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యజమాన్యం వారి తరఫున అందరికీ స్వీట్లు పంచారు

# జానపహాడ్ గ్రామంలో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వీరుల త్యాగాలతో ప్రతిధ్వనించే రోజు ఆగస్టు 15 మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు**



పాలకవీడు ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో గురువారం నాడు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ సచివాలయంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, అంగన్వాడి కేంద్రాల్లో, ఎంపీపీ ఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో పతాకావిష్కరణ గావించి ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ మహత్తర భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వేడుకకు హాజరైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలతో ప్రతిధ్వనించే రోజు ఆగస్టు 15 అని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం గతానికి మాత్రమే సంబంధించినది కాదని ఇది వర్తమానాన్ని ప్రతిబింబించే మన భవిష్యత్తును ఊహించుకునే సమయని ఈ గొప్ప దేశం యొక్క పౌరులుగా న్యాయం, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను సమర్థించే బాధ్యతను మనం కలిగి ఉన్నామని గుర్తు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది మనల్ని మన చరిత్రతో అనుసంధానించే ఒక అందమైన సందర్భమని, అందరికీ స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయం యొక్క విలువలను నిలబెట్టడం మన కర్తవ్యమని అన్నారు మన దేశం అన్ని రంగాలలో గొప్ప ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి అంబటి శేషు ,మల్లేష్ కుర్చీలు,స్టూళ్లు బహుకరణ చేశారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జ్యోతి, బీసీ సెల్ నాగయ్య, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ శేషు, మైనార్టీ నాయకులు షేక్ బాల సైదా, షేక్ సైదులు, షేక్ సైనావలి, అంబేద్కర్ యువ సంఘం కార్యకర్తలు మల్లేష్, చంటి, అశోక్, సైదులు, మరియు ఉమ, రామనరసయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంకు మేనేజర్ శేఖర్ రెడ్డికి ఉత్తమ అవార్డు ప్రధానం

**ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా పురస్కారం అందజేత**

**అవార్డు మరింత బాధ్యత పెంచింది**



వనపర్తి నియోజకవర్గ, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): ఖాతాదారులకు రైతులకు, మహిళలకు, బ్యాంకు వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను వనపర్తి యూనియన్ బ్యాంకు (ఆంధ్రాబ్యాంకు) మేనేజర్ పి.శేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం వనపర్తి జిల్లాలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతమ్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎస్పీ గిరిధర్ ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన పంట రుణమాఫీలో యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.శేఖర్ రెడ్డి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేశారు. అందుకు గాను అధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అందుకున్న అవార్డు మరింత బాధ్యతను పెంచిందని బ్యాంకు సేవలను విస్తరించి అందరికి అందుబాటులో ఉండి పని చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మూలమలలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆత్మకుర్, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆత్మకూర్ తాసిల్దార్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో, పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటన్న,అంగన్వాడి టీచర్ లక్ష్మీదేవమ్మ, ప్రభావతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఏ.సుధాకర్,గ్రామ నాయకులు ప్రతాప్ రెడ్డి,ఆనంద్ గౌడ్,రామన్న గౌడ్, గజేందర్ రెడ్డి, నరేష్, దేవన్న గౌడ్,%ఎ%పి.ఆనంద్ కుమార్, సత్యన్న, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న,బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,అంజి, తిమ్మప్ప, ఐఎఫ్టియు మండల నాయకులు బి.వెంకటన్న, మరియు కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ రిజర్వాయర్ నుండి పంట పొలాలకు నీటిని విడుదల


**నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి**



అమరచింత, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని ప్రతి ఎకరానికి నీరు అందాలనే లక్ష్యంగా భూత్పూర్ రిజర్వాయర్ నుండి అమరచింత మరియు పిన్నంచర్ల గ్రామాల చెరువులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాల తీవ్రత వల్ల సాగునీటి ఎద్దడిని అరికట్ట ఎందుకు చెరువులకు నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో నియోజకవర్గంలోని అన్ని చెరువులు కుంటలు నింపేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ చెరువుల నింపే క్రమంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని సంబంధిత అధికారులతో చర్చించి తప్పకుండా పరిష్కారం మార్గాలు చేస్తామని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాశ్ రెడ్డి, అమ్మపురం శ్రీరాం భూపాల్, పిన్నంచర్ల గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





టేక్మాల్ ), ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని వివిధ గ్రామాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా సంబంధించిన అధికారులు ఉపాధ్యాయులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఎల్లంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి సత్య నారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎల్లంపల్లి మాజీ సర్పంచ్, ఎంపిటిసి, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, కోఆప్షన్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ శాలువాతో సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను, సేవలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులు దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఏఎస్ఐ బీచుపల్లి



ఆత్మకూర్, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ బీచుపల్లి విధులు నిర్వహిస్తున్నారు.ఆయన విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఏఎస్ఐ బీచుపల్లి కి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ సురభి ఆదర్శ్,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ ప్రీతం,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్ఐ బీచ్పల్లికి పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ప్రతిభకు ప్రశాంస పత్రం అందజేత



జవహర్ నగర్, ఆగస్టు 15 (తీన్మార్ ప్రతినిధి): విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రభుత్వం స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కాప్రా తహశీల్దార్ సుచరితకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఎమ్మెల్సీ మహేందర్రెడ్డి చేతల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుచరిత మాట్లాడుతూ ప్రశాంతపత్రం అందుకున్నందుకు సంతోషంగా ఉందని, నాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ భూములు కాపాడుతూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

# చదువుకున్న పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



దేవరకద్ర, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలోని దుప్పల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల 1998 99బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్,ఫైర్ సేఫ్టీ సిలిండర్ ను పూర్వ విద్యార్థులు మహిపాల్ రెడ్డి, పురేందర్, ప్రవీణ్ కుమార్,ప్రకాష్ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ గుప్తా కు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా సహకారం అందిస్తామని భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధి కోసం చేయుత అందిస్తామని తెలిపారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు మూలె ఆంజనేయులు చేతుల మీదుగా మిత్ర బృందాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ రాజు, తిరుపతయ్య, పాండురంగ, శ్రీనివాసులు, నాగేష్, ఇషాక్ పాషా, పూర్వ విద్యార్థులు రమేష్ శెట్టి, దాసు,రఫిక్, రవికుమార్, సత్తన్న, కరుణాకర్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న లారీ, ఒకరు మృతి

హైదరాబాద్: జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ముందు వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో లక్ష్మీదేవి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ దవాఖానకు108 హైవే అంబులెన్స్ ద్వారా తరలించారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా తాండ్రపాడు గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి రోజు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆత్మకూరులో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఆత్మకూర్, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పురపాలక కార్యాలయంలో మరియు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో, అంగన్వాడీ సెంటర్లో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ బీచుపల్లి , ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ మరియు మండల



ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్, వైస్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఏ నాగరాజు కో ఆప్షన్ సభ్యులు ఆయా శాఖ అధికారులు కార్యాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముల ఆశయాలతో ముందుకు సాగాలి





అమరచింత, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పుర ప్రముఖుల సమక్షంలో 78వ స్వతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అమరచింత ఎత్తిపోతల సంఘం అధ్యక్షురాలు సౌజన్య లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి భారత దేశ స్వతంత్రం గురించి విద్యార్థులకు వివరిస్తూ వారియొక్క ఆశయాలతో ముందుకు నడవాలని అన్నారు తదనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థు లకు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందినవిద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాష, దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కళావతమ్మ, జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు అగ్రిపా, శారద, ఎం.రాములు, పద్మమ్మ, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెబ్బేరు, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తమ వేషాదరణ తో అందరిని ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిసా, భరతమాత, అంబేద్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రజలు, విద్యార్థుల్లో స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తిని నింపాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా ఉపాధ్యాయులు తెలిపారు. పెబ్బేరు తహాశీల్దారు కార్యాలయం వద్ద తహాశీల్దార్ లక్ష్మీ,మండల పరిషత్ కార్యాల



యంలో ఎంపీడీఓ రవీందర్,మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ చంద్రమౌళి, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీలో ప్రత్యేకాదిరులు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించు కున్నారు. మిఠాయిలు, అరటిపళ్ళు పంచి పెట్టారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు

వరంగల్ జిల్లా, ఆగస్ట్ 15 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ రవీందర్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల



ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ రవీందర్, %ఎ%అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది స్వాతంత్ర సమరయోధులు ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ,పండిత్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరియు ఎందరో మహనీయుల త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత స్వతంత్ర సమరయోధులు పండిత్ జవహర్లాల్ నేతృత్వంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని హరిత విప్లవం,క్షీర విప్లవం,భారీ ప్రాజెక్టులు నిర్మించి, ఐఐటీ, ఐఐమ్, ఐఎస్ఆర్ఓ లాంటి సంస్థలను భారీ పరిశ్రమలు నెలకొల్పి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి, ప్రపంచంతో పోటీపడేలా ఉన్నతంగా తీర్చిదిద్దారని తెలిపారు. అనంతరం ఇందిరా గాంధీ నేతృత్వంలో బ్యాంకుల జాతీయకరణ,రాజీవ్ గాంధీ నేతృత్వంలో సాంకేతిక విప్లవం, తదనంతరం,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని వారి సేవలను కొనియాడారు.



# కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గారు కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఐజీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఐజి కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. 100 డయల్ కు ఫోన్ రాగానే వెంటనే స్పందించి భాధితులకు అండగా నిలవాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్లో భాగంగా పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలను చేదించడంలో మరియు నేరాలను నియంత్రించడంలో ప్రజలను కూడా



భాగస్వాములను చేస్తూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపీఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,%ఎ%సీఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ విద్యార్థుల చేయూత

## పాఠశాలకు మైక్ సెట్ వితరణ

నారాయణ్ పేట జిల్లా, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజక వర్గం, నర్వ మండలం, నర్వ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు చేయూతనందించాలనే ఉద్దేశంతో మైక్ సెట్ వితరణ చేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ఎస్ఎస్సి 2001-2002 బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో 40 వేల రూపాయల విలువైన మైక్ సెట్ ను పాఠశాలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్వ జి.హెచ్.ఎం. రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో ఉపయోగించేందుకు వీలుగా మైక్ సెట్ కావాలని అభ్యర్థించిన వెంటనే స్పందించడం చాలా సంతోషకరం అన్నారు. అడిగిన వెంటనే సహకరించిన పూర్వ విద్యార్థులకు ఆయన పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సైన్స్ ల్యాబ్ మెటీరియల్ మరియు లైబ్రరీ కి సంబంధించిన మెటీరియల్ కోసం కూడా సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థి చంద్రవదన్ తెలిపారు. పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, మన్యం, రఘు, ప్రకాష్, శ్రీశైలం, రాజు, మురళి ప్రసాద్, శ్రీనివాసులు, మల్లేష్, విజయ్ కుమార్, స్వరూప, పూర్వ విద్యార్థులు ఆర్ అయ్యన్న, చంద్రవదన్, విజయసింహ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, దివాకర్, రవీందర్ రెడ్డి శ్రీకాంత్, ఆంజనేయులు, కృష్ణమ్మ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంవి.రామన్ హైస్కూల్లో ఘనంగా 78వ స్వాతంత్ర వేడుకలు





## జాతీయ జెండాను ఆవిష్కరించిన మొగిలి శ్రీధర్ గౌడ్

ఆత్మకూర్, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఎం.వి.రామన్ పాఠశాల ఆవరణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆత్మకూరు మాజీ ఎంపీపీ ఎమ్వి రామన్ పాఠశాల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థులు ఉపన్యాసాలతో ప్రముఖుల ప్రసంగాలతో ఉపాధ్యాయులు ఉపన్యాసాలతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆన్సిశ్రీధర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి ఆవార్డు అందుకున్న అనిల్ కుమార్

హన్మకొండ, ఆగస్టు 15 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డిప్యూటీ డెమోగా విధులు నిర్వహిస్తున్న ఈదుల అనిల్ కుమార్ కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం పట్ల తోటి ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఉద్యమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. అనిల్ కుమార్ జిల్లాలోని ప్రజలకు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు, సూచనలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని తోటి ఉద్యోగులు తెలిపారు. సమయపాలన పాటిస్తూ ఉద్యోగులతోను, ప్రజలతోనూ కలిసిమెలిసి ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ పనిచేస్తున్నానని అనిల్ కుమార్ తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన వరంగల్ జిల్లా డీఎంహెచ్వో వెంకటరమణ, సహచర ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ పని చేస్తానని అనిల్ తెలిపారు.



# బంగ్లాతో టెస్టు సిరీస్.. బుమ్రా దూరం! ఆ యువ ఆటగాడికి లక్కీ ఛాన్స్?

శ్రీలంకతో వన్డే సిరీస్ ముగిసిన అనంతరం టీమిండియా ప్రస్తుతం సెలవులో ఉంది. అనంతరం స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ తలపడనుంది. సెప్టెంబర్ 19 నుంచి ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇక శ్రీలంక పర్యటనకు దూరంగా టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా.. బంగ్లాతో సిరీస్‌కు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ భారత పేస్ గుర్రానికి మరి కొన్ని రోజుల పాటు విశ్రాంతిని పొడిగించాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. బుమ్రా నేరుగా అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.

అర్షదీప్ అరంగేట్రం?

ఇక బుమ్రా గైర్హాజరీ నేపథ్యంలో యువ పేసర్ అర్షదీప్ సింగ్‌కు అవకాశమివ్వాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వైట్‌బాల్ క్రికెట్‌లో తానెంటో నిరూపించుకున్న అర్షదీప్.. ఇప్పుడు టెస్టుల్లో కూడా అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**